# మాది గరీబోళ్ల ప్రభుత్వం



జగిత్యాల రూరల్ : పొరండ్లలో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్

- **పథకాలు అమలు చేస్తూ అండగా నిలుస్తున్నాం**
- **దొంగహామీలతో ఎంపీగా గెలిచిన అర్వింద్ ఏం చేసిండు..?**
- **అభివృద్ధి చేస్తున్నం.. ఆశీర్వదించండి**
- **జగిత్యాల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల రూరల్, నవంబర్19: 'బీఆర్ఎస్ ప్రభుత్వం గరీబోళ్ల ప్రభుత్వం. పేదల పక్షాన ఉంటూ, అనేక పథకాలతో అండగా నిలుస్తుంది. అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజావసరాలు తీరుస్తున్నది. మేం చేస్తున్న పనులన్నీ మీ కండ్ల ముందే ఉన్నయి. నన్ను మరొకసారి ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి. మరింత అభివృద్ధి చేస్తానని' జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం జగిత్యాల మండలం పొలాస, హైదర్‌పల్లి, పొరండ్ల, బాలపల్లి గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం ఆయా చోట్ల కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి, మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గరీబోళ్ల ప్రభుత్వమని, ఆసరా పింఛన్లు, దివ్యాంగుల పింఛన్, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు ఫించన్ ఇస్తున్నదని చెప్పారు. రైతులకు రైతుబంధు ఇచ్చినం, కాంగ్రెస్ పాలనలో రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచి పేద వర్గాలకు మేలు చేసినట్లు చెప్పారు. త్వరలోనే అర్హులైన మహిళలందరికీ రూ.3వేలు పింఛన్ అందజేస్తామన్నారు. పింఛన్ ఇచ్చిన తర్వాతనే ఎంపీ ఎన్నికల్లో కవితకు ఓటు వేయాలని అడుగుతామన్నారు. దొంగహామీలతో ఎంపీగా గెలిచిన అరవింద్ జగిత్యాల నియోజకవర్గాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఐదేండ్లలో ఒక్క పనీ కూడా చేయలేదని మండిపడ్డారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసి అన్ని వర్గాలకు అండగా నిలిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని కొనియడారు. రాష్ట్రంలో 30లక్షల మంది విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. గ్రామాల్లో రోడ్లు వేశాం, కుల సంఘాల భవనాలకు నిధులిచ్చాం, రానున్న కాలంలో ఇంకా చేస్తామన్నారు. తిన్న రేవు మరువవద్దని, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలన్నారు. రానున్న కాలంలో రేషన్ కార్డులు ద్వారా సన్న బియ్యం సరాఫరా చేస్తామని చెప్పారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రూ.5లక్షల ఉచిత బీమా కల్పిస్తామన్నారు. ఆసరా, వికలాంగుల పెన్షన్, రైతు బంధు ఆర్థిక సహాయాన్ని పెంచుతామన్నారు. గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించి రూ.400కే అందజేస్తామని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంటలకు మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నదని, అది సరిపోతదా..? పంటలు ఎండి పోతాయి, మన భూములు ఎడారులవుతాయని రైతన్నలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 24 గంటల ఉచిత కరెంట్, పంట పెట్టుబడి సాయం, సాగునీరందిస్తున్న సీఎం కేసీఆర్ వెంటే ఉండాలన్నారు. తెలంగాణ రాకముందు.. జగిత్యాల ప్రాంతం ఎట్లుండె.. ఇప్పుడెలా మారిందో.. గుర్తించాలని, నాటికి నేటికి తేడాను గమనించాలని కోరారు. ఇక్కడ సర్పంచు రమ్య, ఎంపీటీసీలు రెడ్డి రత్నమాల, ఆరె సౌజన్య, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సందీప్‌రావు, సీనియర్ నాయకులు దామెధర్ రావు, ఎల్లారెడ్డి, దావ సురేష్, నాయకులు ఆరె రవి, గంగాధర్, గంగారెడ్డి, హరీశ్, ఆయా గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నృసింహుడి సన్నిధిలో ఎమ్మెల్సీ కవిత



ధ్వజ స్తంభం వద్ద మొక్కుకుంటున్న ఎమ్మెల్సీ కవిత

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్19: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆమెకు, దేవస్థాన సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల్లో పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించారు. పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇక్కడ ఈఓ శ్రీనివాస్, దేవస్థానం రెనోవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, ఇనుగంటి రమావేంకటేశ్వరరావ్, గందె పద్మశ్రీనివాస్, గునిశెట్టి రవి, చుక్క రవి, వేమలు నరేశ్, గుంపుల రమేశ్, పల్లెర్ల సురేందర్, అక్కనపల్లి సురేందర్ ఉన్నారు.

# ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దు



తిమ్మాయిపల్లిలో చిన్నారులు, బీఆర్ఎస్ శ్రేణులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- **వారితో అయ్యేది లేదు.. పోయేది లేదు**
- **బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ తెలంగాణ**
- **కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల**
- **ఎనిమిది గ్రామాల్లో విస్తృత ప్రచారం**

కోరుట్ల రూరల్, నవంబర్ 19: ''అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని చెబుతున్న ప్రతిపక్షాల మాటలు నమ్మితే నిండా మునుగుతం. వారితో అయ్యేది లేదు.. పోయేది లేదు. వ్యవసాయానికి కాంగ్రెస్ మూడు గంటల కరెంటే ఇస్తా అంటున్నది. అది సరిపోతదా..? ఒకసారి రైతులు ఆలోచించాలి. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాలా..? మూడు గంటలు ఇచ్చే కాంగ్రెస్ కావాలా..? నిర్ణయం తీసుకోవాలని' కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శించే ప్రతిపక్షాలు ముందు అభివృద్ధి అంటే ఏంటో తెలుసుకోవాలని, మీ పాలనలో ఏ ఒక్క పనైనా చేస్తే తెలిసేదని ఎద్దేవా చేశారు. ఇలాంటి మాటలు మాట్లాడే వారిని నమ్మితే మోసపోతామన్నారు. ఆదివారం కోరుట్ల మండలం యూసుఫ్‌నగర్, ధర్మారం, తిమ్మాయిపల్లి, అయిలాపూర్ అనుబంధ గ్రామమైన కిషన్‌రావుపల్లె, నాగులపేట, సంగెం, చిన్నమెట్‌పల్లి, కల్లూరు గ్రామాల్లో రోడ్ షో నిర్వహించగా, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడారు. బీజేపీ నాయకుడు ఎంపీగా గెలిచిన ఐదేండ్లలో నియోజకవర్గానికి చేసిందేమీలేదని, కులాల, మతాల పేరుతో గ్రామాల్లో చిచ్చుపెడుతున్నారే తప్పా ఒక్కసారైె మీ గ్రామానికి వచ్చారా..? అని ప్రజలను ప్రశ్నించారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమీలేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో ప్రగతి సాధించినట్లు చెప్పారు. రైతులను ఏనాడు పట్టించుకోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఇప్పుడు ఓట్ల కోసం మీ ముందుకు వస్తున్నారో.. నిలదీయాలని గ్రామస్తులకు సూచించారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను అన్ని రంగాల్లో తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాల్సిన అవసరముందన్నారు. సమైక్య పాలనలో కరెంటు కోతలతో ఇబ్బందులు పడి, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక 24 గంటల ఉచిత విద్యుత్‌తో మూడు పంటలను పండించుకుంటున్న రైతులు ఆలోచించాలన్నారు. అప్పటి పరిస్థితులు, ఇప్పుడున్న పరిస్థితులను గమనించాలని సూచించారు. ' సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో నేను మీ ముందుకు వచ్చానని, 'మీ బిడ్డగా ఆశీర్వదించితే. మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి అండగా నిలుస్తానన్నారు. కోరుట్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుంచామని, తన తండ్రిని ఆదరించినట్లుగానే తననూ ఆదరించి కారు గుర్తుకు ఓటేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ఎంపీపీ చీటి స్వరూప, ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- **వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



అంబేద్కర్ సంఘంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ, నవంబర్ 19: అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకురావాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. ఆదివారం సంఘం భవనంలో సంఘం పెద్దమనిషి కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చల్మెడకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. అనంతరం సంఘం సభ్యులను ఉద్దేశించి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏమిలేదని సూ చించారు. అసంపూర్తిగా ఉన్న సంఘం భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గెలిచిన వెంటనే సంఘం భవనాల పూర్తి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నాయకులు గూడూరి మధు, నామాల లక్ష్మీరాజం, ముద్రకోల వెంకటేశం, నాయకులు పెంట రాములు, పెంట శంకర్, పెంట రాజయ్య, పెంట చంద్రయ్య, సావనపల్లి శ్రీధర్, పెంట నారాయణ, గాజుల పోశెట్టి, పెంట పోచయ్య, దుర్గయ్య, సంతోష్, సావనపల్లి శేఖర్, శ్రీను, కుమ్మరి లక్ష్మీరాజం ఉన్నారు.

# సల్లంగసూడు పోచమ్మ తల్లీ..

- **ఆలయంలో ఎమ్మెల్యే సుంకె పూజలు**



నర్సింగాపూర్ పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

బోయినపల్లి, నవంబర్ 19: సల్లంగసూడు పోచమ్మతల్లీ.. అంటూ బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లోని ఆలయంలో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భా గంగా ఆదివారం గ్రామస్తులంతా పోచమ్మ బోనా లు నిర్వహించారు. ఈ వేడుకకు సుంకె రవిశంకర్ హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మం డలాధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, తదితరులు ఉన్నారు.